శివరాత్రికి ప్రత్యేక ఆర్‌టిసి బస్సులు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఈ నెల 26వ తేదీ మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఎపిఎస్‌ఆర్‌టిసి ఆధ్వర్యాన జిల్లావ్యాప్తంగా ప్రసిద్ధ క్షేత్రాలకు బస్సులు నడపుతున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎన్‌విఆర్.వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏలూరు డిపో నుండి బలివే క్షేత్రానికి ఈ నెల 25వ తేదీ మధ్యాహ్నం నుండి 27వ తేదీ ఉదయం వరకు దాదాపు 40 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు పేర్కొన్నారు. ఆ రోజు ద్వారకాతిరుమల పాదయాత్రగా వెళ్లే యాత్రికుల సౌకర్యార్థం ద్వారకాతిరుమల నుండి ఏలూరు దాదాపు 25 బస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. వీరంపాలెంలోని స్పటిక శివలింగ దర్శనానికి ఏలూరు నుండి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు వివరించారు. పట్టిసీమకు జంగారెడ్డిగూడెం నుండి 36 బస్సులు, తాడ్వాయికి మూడు బస్సులు 25వ తేదీ మధ్యాహ్నం నుండి 27వ తేదీ ఉదయం వరకు ఏర్పాటు చేశామన్నారు. నూజివీడు డిపో నుండి బలివే క్షేత్రానికి 15 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు చెప్పారు. ప్రయాణికుల సంఖ్యను బట్టి ఇంకా బస్సులు పెంచుతామన్నారు.

కొల్లేరు సమస్యపై భరోసా కరువు..!

సిఎం, డిప్యూటీ సిఎంలతో ఎంపీ పుట్టా, ఎంఎల్‌ఎలు సమావేశం

జిరాయితీ, సొసైటీ భూములు 22 వేల ఎకరాలపై చర్చ

చెరువుల ధ్వంసం సమస్యను లేవనెత్తిన ప్రజాప్రతినిధులు

వెంటనే ఆపేలా చర్యలకు ప్రభుత్వం నుంచి దక్కని హామీ

సంబంధిత శాఖలతో మరో వారం, పది రోజుల్లో సమావేశమని ముక్తాయింపు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

కొల్లేరులో చెరువులకు గండ్లు కొడుతూ ధ్వంసం చేస్తున్న సమస్యకు ప్రభుత్వం నుంచి ఎటువంటి భరోసా లభించకపోవడంపై కొల్లేరు రైతులు తీవ్ర నిరాశలో మునిగిపోయారు. సుప్రీంకోర్టు ఆదేశాలంటూ అటవీశాఖ అధికారులు కొన్ని రోజులుగా చేపల చెరువులకు గండ్లు కొట్టడం కొల్లేరు రైతులకు నిద్రలేకుండా చేస్తోంది. చెరువులకు గండ్లు కొడితే తీవ్రంగా నష్టపోతామని, కొల్లేరు సరిహద్దులు సరిగా నిర్ణయించకపోవడంతో ఇప్పటికే జిరాయితీ, సొసైటీ భూములను సైతం కోల్పోయామని వాపోతున్నారు. ఇప్పుడు ఉన్న చెరువులకు గండ్లు కొడితే తాము రోడ్డున పడాల్సి వస్తుందని కొల్లేరు రైతులు ఘొల్లుమంటున్న పరిస్థితి ఉంది. దీనిపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో కొల్లేరును ఆనుకుని ఉన్న ఎంఎల్‌ఎలు డాక్టర్ కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, బడేటి రాధాకృష్ణయ్య, పత్సమట్ల ధర్మరాజు, టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు సోమవారం అమరావతి సచివాలయంలో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సమావేశంలో ఏలూరు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, మంత్రి కొలుసు పార్థసారథి సైతం పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులంతా కొల్లేరు రైతుల సమస్యలను, అక్కడి ఇబ్బందులను సిఎం, డిప్యూటీ సిఎం దృష్టికి తీసుకెళ్లారు. జిరాయితీ భూములు 15 వేల ఎకరాలు, సొసైటీ భూములు ఏడు వేల ఎకరాలు విడదీయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతిచ్చిందని, గత వైసిపి ప్రభుత్వం సర్వే చేసి హద్దులు నిర్ణయించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని తెలిపారు. ఆ కారణంగా కొల్లేరు ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం జరిగిందని ఎంపీ, ఎంఎల్‌ఎలంతా సిఎం, డిప్యూటీ సిఎంల దృష్టికి తీసుకెళ్లారు. కొల్లేరు ప్రాంత ప్రజల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని సమస్య పరిష్కారానికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని వీరంతా కోరారు. కొల్లేరు సమస్య శాశ్వత పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు ప్రజాప్రతినిధులు తెలిపారు. జిల్లా ప్రజాప్రతినిధులతో సిఎం, డిప్యూటీ సిఎం కొల్లేరు సమస్యపై సమగ్రంగా చర్చించినట్లు తెలుస్తోంది. సుప్రీంకోర్టు తీర్పునకు లోబడి కొల్లేరు ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. కొల్లేరు ప్రాంతంలో పర్యావరణానికి ఎలాంటి ముప్పు వాటిల్లకుండా, అక్కడి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగు న్యాయం చేయడానికి ప్రభుత్వపరంగా పూర్తి అండగా ఉంటామని సిఎం, డిప్యూటీ సిఎం చెప్పినట్లు ప్రజాప్రతినిధులు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

చెరువుల ధ్వంసంపై మరోసారి సమావేశం

సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో కొల్లేరు ప్రాంతంలో అధికారులు చేపట్టిన చెరువుల ధ్వంసం ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేసే దిశగా న్యాయపరంగా ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారని ప్రజాప్రతినిధులు తెలిపారు. త్వరలో పర్యావరణ, అటవీశాఖల అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించి ప్రభుత్వం ఒక నిర్ణయానికి వస్తుందని హామీ ఇచ్చినట్లు తెలిసింది. చెరువుల ధ్వంసం నిలిపివేతకు ప్రభుత్వం భరోసా ఇస్తుందని ఆశించిన కొల్లేరు రైతులు తీవ్ర నిర్వేదంలో మునిగిపోయారు. అధికారులిచ్చిన నివేదిక ఆధారంగా కొల్లేరు ప్రాంత ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అక్కడి ప్రజలు ఎలాంటి ఆందోళనా చెందాల్సిన అవసరం లేదని సిఎం భరోసా ఇచ్చినట్లు ఎంపీ, ఎంఎల్‌ఎలు చెబుతున్నారు. కొల్లేరు ప్రాంత ప్రజలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందనే విషయాన్ని అక్కడి ప్రజలకు తెలియజేయాలని జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులకు సిఎం సూచించినట్లు తెలిపారు. కొల్లేరు సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారన్నారు.

పారదర్శకంగా పట్టభద్రుల ఎంఎల్‌సి ఓట్ల లెక్కింపు

ఓట్ల లెక్కింపులో అత్యంత జాగ్రత్త వహించాలి

ఎన్నికల పరిశీలకులు సిహెచ్.శ్రీధర్, రిటర్నింగ్ అధికారి కె.వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికల ఓట్ల లెక్కింపు పారదర్శకంగా జరిగేలా సంబంధిత అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఎన్నికల పరిశీలకులు సిహెచ్.శ్రీధర్ అన్నారు. స్థానిక సిఆర్‌రెడ్డి కళాశాల ఆడిటోరియంలో సోమవారం పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించిన శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశీలకులు సిహెచ్.శ్రీధర్ మాట్లాడుతూ ఎటువంటి పొరపాట్లకూ తావులేకుండా సజావుగా, ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకుని ఓట్ల లెక్కింపు ప్రక్రియ అంతా పారదర్శకంగా, సజావుగా జరిగేందుకు కౌంటింగ్ సిబ్బంది కృషి చేయాలన్నారు. ఎంఎల్‌సి ఓట్ల లెక్కింపు ప్రక్రియలో అనుసరించాల్సిన విధానం, ప్రాథమిక దశ ఓట్ల లెక్కింపు డీటైల్డ్ కౌంటింగ్, రిజెక్టెడ్, డౌట్‌ఫుల్ ఓట్లు, కౌంటింగ్ ఏజెంట్లు తదితర అంశాలపై కౌంటింగ్ సూపర్‌వైజర్లు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ మార్చి 3వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమవుతుందన్నారు. కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్లు ఉదయం ఆరు గంటలకే కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఈ ఎన్నికల్లో 35 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారన్నారు. మొత్తం 3,14,984 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సుమారు మూడు రోజులపాటు కొనసాగే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా షిఫ్టులవారీ ఓట్ల లెక్కింపు సిబ్బందిని నియమించామని చెప్పారు. దానికి అనుగుణంగా సిబ్బంది హాజరు కావాలన్నారు. ఓట్ల లెక్కింపునకు 28 టేబుల్స్, 17 రౌండ్లు నిర్వహించేందుకు ప్రతిపాదనలు పంపామన్నారు. కౌంటింగ్ ఏజెంట్ల విధులు, ప్రాథమిక దశ ఓట్ల లెక్కింపు డీటైల్డ్ కౌంటింగ్, రిజెక్టెడ్, డౌట్ ఫుల్ ఓట్లు, కౌంటింగ్ ఏజెంట్ల విధులు, బ్యాలెట్ బాక్సులు తెరవడం, బ్యాలెట్ పేపర్లు కట్టలు కట్టడం తదితర అంశాలపై కౌంటింగ్ అబ్జర్వర్లు, సూపర్‌వైజర్లు, సిబ్బందికి డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, మాస్టర్ ట్రైనీస్ శ్రీనివాస్, ఫణి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ప్రాక్టికల్‌గానూ ఓట్ల లెక్కింపు ప్రక్రియపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్‌ఒ వి.విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్‌డిఒ అచ్యుత అంబరీష్, డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, మైక్రోఅబ్జర్వర్లు, కౌంటింగ్ సూపర్‌వైజర్లు, ఓట్ల లెక్కింపు సిబ్బంది పాల్గొన్నారు.

కౌంటింగ్ శిక్షణను పరిశీలిస్తున్న కలెక్టర్, జెసి

పోలింగ్‌కు సన్నద్ధం కావాలి : కలెక్టర్

ప్రజాశక్తి - ఏలూరు

పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27న జరగనున్న పోలింగ్ ఏర్పాట్లకు సంబంధిత అధికారులు సర్వసన్నద్ధం కావాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. సోమవారం సాయంత్రం స్థానిక గౌతమి సమావేశ మందిరంలో పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లు, ఎన్నికల నిర్వహణ సంసిద్ధతపై జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డితో కలిసి ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలన్నారు. చెక్‌లిస్టు ప్రకారం ఎన్నికల సామగ్రి పంపిణీ పకడ్బందీగా జరగాలని, ఒకటికి రెండుసార్లు అన్నీ పరిశీలించుకోవాలన్నారు. ఇప్పటికే పోలింగ్ సిబ్బందికి రెండు విడతల శిక్షణ ఇచ్చామన్నారు. ఓటరు స్లిప్‌ల పంపిణీ, వెబ్‌కాస్టింగ్, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను కలెక్టర్ సమీక్షించారు. రిసెప్షన్ సెంటర్ వద్ద మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌కు మూడంచెల భద్రత ఏర్పాటు చేయాలన్నారు. ఓటు వేయడంపైనా ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్లకు సంబంధించి రోజూవారీ వచ్చే పోస్టల్ బ్యాలెట్లను ఎప్పటికప్పుడు స్ట్రాంగ్‌రూములో భద్రపర్చాలన్నారు. పోలింగ్ సిబ్బంది నియామకాలను మరోసారి పరిశీలించుకోవాలన్నారు. ఎన్నికలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులుంటే 1950 నెంబరుకు తెలియపర్చవచ్చన్నారు. మద్యం, నగదు పంపిణీ వంటి చర్యలకు పాల్పడితే సమాచారం అందించాలన్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి 456 పోలింగ్ కేంద్రాలకు 71 జోన్లకు జోనల్ అధికారులను, 99 మంది రూట్ అధికారులను నియమించారన్నారు. ఏలూరు సిఆర్‌రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. అక్కడ ఎన్నికల సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్‌ఒ వి.విశ్వేశ్వరరావు, ఎఎస్‌పి ఎన్.సూర్యచంద్రరావుతోపాటు పలువురు ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడేది

పిడిఎఫ్ మాత్రమే

ప్రజాశక్తితో సిట్టింగ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు (ఐవి)

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వానికి ఓటు వేశారు. తొమ్మిది నెలలవుతున్నా వారికిచ్చిన హామీలను ఏమాత్రం అమలు చేయలేకపోతున్నారు. ముఖ్యంగా నిరుద్యోగుల సమస్యలను కనీసంగానైనా పట్టించుకోవడం లేదు. ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఈ ప్రభుత్వంపై కన్పిస్తోంది. విజ్ఞులైన పట్టభద్రులు కూటమి అభ్యర్థిని తప్పకుండా ఓడిస్తారు. సొంత ప్రయోజనాలను పక్కనపెట్టి ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా, ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా పిడిఎఫ్ ఎంఎల్‌సిలు నిత్యం ప్రజా పోరాటాలు సాగిస్తున్నారు. ఆ ప్రజలే పిడిఎఫ్ ఎంఎల్‌సిలను మరోసారి గెలిపిస్తారని ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల సిట్టింగ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు (ఐవి) అన్నారు. ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను ఆయన పంచుకున్నారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న కూటమి

ప్రస్తుతం ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు, ఉత్తరాంధ్ర జిల్లాల ఎంఎల్‌సి ఎన్నికలు జరుగుతున్నాయి. మూడు చోట్ల కూటమి పక్షాన అభ్యర్థులు పోటీలో నిలిచారు. అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలవుతున్నా ఇచ్చిన హామీల అమలులో జాప్యం జరుగుతుంది. అది వ్యతిరేక ఓటుగా మారే అవకాశం ఉంది. కూటమిని ఎవరూ కూల్చనక్కర్లేదు. దానికి అదే కూల్చేసుకుంటుంది. ప్రజా వ్యతిరేకతే ఆ రకంగా పని చేస్తుంది. గతంలో కూడా ఇంత చేశాం. అంత చేశామని గొప్పలు చెప్పుకున్న జగన్మోహన్‌రెడ్డికి కూడా ఇదే అనుభవం ఎదురైంది. ఆ రకంగా గ్రాడ్యుయేట్స్ స్థానాలు అన్నింటా పాలకపక్షం ఓటమి చవిచూసింది. అధికారంలో ఉన్న వాళ్లు ఎన్ని హామీలిచ్చినా వాటి అమలులో జాప్యం వంటి ఇతర అనేక కారణాలు అధికార పక్షానికి వ్యతిరేక గాలి వీచే అవకాశం ఉంది. ఇటువంటి కారణాలతో అధికార పార్టీ అభ్యర్థిని పోటీలో పెట్టిస్తే గెలుపు నల్లేరు మీద నడక అనుకుంటే సాధ్యం కాదు. పిడిఎఫ్ బలమైన పునాది కలిగి, వ్యవస్థీకృతమైన ఓటింగ్ కలిగినటువంటి ఒక వ్యవస్థగా నేడు అభివృద్ధి చెందింది. అదే పిడిఎఫ్ గెలుపునకు ఒక శుభ పరిణామం.

ప్రజా సమస్యలపై పోరాడే, మాట్లాడే వేదికగా పిడిఎఫ్

పిడిఎఫ్‌కు వర్గ, ప్రజా సంఘాల మద్దతు పూర్తిగా ఉంది. అదే గెలుపులో కీలక భూమిక పోషిస్తుంది. 2007 నుంచి సుమారు 18 ఏళ్ల పాటు పిడిఎఫ్ తరపున పోటీ చేసిన అభ్యర్థులు గెలిచి ప్రజా సమస్యలపై పోరాడారు. శాసనమండలి బయట, లోపల కూడా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేశారు. ప్రజల సమస్యలు విని, వినతులు తీసుకుని శాసనమండలిలో గళం వినిపించడంతోపాటు అవసరమైతే దాని మీద ప్రభుత్వానికి లేఖలు కూడా రాశాం. ప్రజాసంఘాలు చేస్తున్న అనేక పోరాట, ఉద్యమాలకు మద్దతుగా నిలిచాం. ప్రత్యక్షంగా పాల్గొంటున్నాం. ఇటువంటి పని ఏ అధికార, ప్రతిపక్షమూ చేయలేదు. అడపాదడపా చేసినా అవి వాళ్ల రాజకీయ ప్రయోజనాలకు మాత్రమే. లేదా ప్రతిపక్షాలుగా తమ ఉనికి చాటుకునేందుకు బాధితుల తరపున మాట వినిపించి వచ్చారే తప్ప సమస్య పరిష్కారం కోసం నిజాయితీగా కృషి చేసిన దాఖలాలు లేవు.

అందుకే పాలక, ప్రతిపక్షాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు. అదే పిడిఎఫ్‌కు ప్రయోజనాన్ని చేకూరుస్తుంది. ఎన్నికల రాజకీయాల కోసమో, పదవుల కోసమో, సొంత ప్రయోజనాల కోసమో పిడిఎఫ్ అభ్యర్థులు పోటీ చేయరు. ప్రజా సమస్యలు వినిపించేందుకు, బాధితులకు బాసటగా ఉండేందుకే పిడిఎఫ్ పోటీలో నిలుస్తుందనే అభిప్రాయం ప్రజల్లో బలంగా ఉంది. నిజాయితీగా పిడిఎఫ్ పనితీరును గమనించిన ఎవరైనా సరే పాలక, ప్రతిపక్షాల వైపు మొగ్గు చూపరు. అటువంటి ఒక బ్రాండ్ ఇమేజ్‌ను క్రియేట్ చేసుకుంది పిడిఎఫ్. ప్రజా సమస్యలపై పోరాడే, మాట్లాడే వేదికగా పిడిఎఫ్‌ను ప్రజలు చూస్తున్నారు.

ప్రజలు చేసిన ప్రతి పోరాటాన్ని బలపరిచాం

పిడిఎఫ్‌గా అంగన్వాడీ, ఆశ, మిడ్‌డే మీల్స్, వాలంటీర్లు, నిరుద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, అవుట్‌సోర్సింగ్, రెగ్యులర్ ఉద్యోగులు, మెడికల్ హెల్త్ డిపార్టుమెంట్లలో పని చేస్తున్న వారు విద్యార్థులతోపాటు ఏవైతే వర్గ, ప్రజాసంఘాలు ఉన్నాయో వారు చేసే పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొంటున్నాం. పిలిస్తే పలికేది పిడిఎఫ్. రమ్మంటే వచ్చేది పిడిఎఫ్. ఆ రకమైన పద్ధతుల్లో మేధో శ్రమజీవులు, శ్రామిక జీవుల పక్షాన పిడిఎఫ్ ఉంటుంది. పిడిఎఫ్ రాజకీయ పక్షం కాదు. రాజకీయ రహితమూ కాదు. కానీ పిడిఎఫ్ కచ్చితంగా ప్రజా రాజకీయాలు చేస్తుంది. పిడిఎఫ్‌ది వ్యక్తిగత విమర్శ కాదు. విధానపరమైన విమర్శ.

ఆప్కాస్‌ను రద్దు చేయాలని ఆందోళన

ప్రజాశక్తి - చింతలపూడి

ఆప్కాస్‌ను రద్దు చేసి మున్సిపాల్టీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది జీతాల బాధ్యతను కాంట్రాక్టు ఏజెన్సీలకు అప్పగించాలనే ప్రభుత్వ ఆలోచన వెంటనే విరమించుకోవాలని, ఆప్కాస్‌ను కొనసాగించాలని సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యాన స్థానిక నగర పంచాయతీ కార్యాలయం వద్ద కార్మికులు సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం కమిషనర్ పావనికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌వి.సత్యనారాయణ, ఎఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి తోర్లపాటి బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆప్కాస్ విధానం ద్వారా మున్సిపల్ కార్మికులకు జీతాలు ఒకటి లేదా రెండో తేదీనే అందేవన్నారు. కాంట్రాక్ట్ ఏజెన్సీలకు ఈ బాధ్యతను అప్పగించడం వల్ల జీతాలు రెండు, మూడు నెలలు ఆలస్యమయ్యే అవకాశం ఉందని, అదే విధంగా పిఎఫ్, ఇఎస్‌ఐ విషయంలోనూ ఇబ్బందులు ఉంటాయని తెలిపారు. ధర్నాకు సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, ఎఐటియుసి నేత చేపల శ్రీనివాసరావు మద్దతు తెలిపారు. పారిశుధ్య కార్మికులు వెలగాడి అనురాధ, వెలగాడి పద్మ, వడిత్య బాలు, చిన్నయ్య, వలి, మరి దాసు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



చింతలపూడిలో..

జంగారెడ్డిగూడెంలో..

జంగారెడ్డిగూడెం: ఆప్కాస్ విధానాన్ని రద్దు చేయొద్దని కోరుతూ స్థానిక మున్సిపల్ కార్మికులు సుమారు 60 మంది సిఎం చంద్రబాబుకు సోమవారం పోస్టుకార్డులు పంపారు. తక్షణం ఆప్కాస్ రద్దు యోచన విరమించుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

నేటితో ఎన్నికల ప్రచారానికి తెర

ముగియనున్న పట్టభద్రుల

ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం

పోలింగ్ కేంద్రాల సమీపంలో మద్యం

దుకాణాలు రెండు రోజులు బంద్

ఉత్కంఠ రేపుతున్న ఎన్నికల సమరం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం ఐదు గంటలతో ముగియనుంది. మరో 48 గంటల్లో ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుండటంతో ఎన్నికల పోరు ఉత్కంఠ రేపుతోంది. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు. మంగళవారం ఎన్నికల సామగ్రిని సిబ్బందికి అందించే ప్రక్రియ జరగనుంది. మంగళవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఎన్నికల రోజు 27వ తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకూ పోలింగ్ కేంద్రాల సమీపంలో మద్యం దుకాణాలను మూసివేయాలని ఎన్నికల అధికారి, కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాలు జారీ చేశారు. జనవరి 29న ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఫిబ్రవరి మూడో తేదీన నోటిఫికేషన్ విడుదల చేయడంతో నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. ఫిబ్రవరి పదో తేదీ వరకూ నామినేషన్ల ప్రక్రియ సాగింది. 13న విత్‌డ్రాల పర్వంతో నామినేషన్ల ఘట్టం ముగిసింది. మొత్తం 35 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. కొద్దిరోజులుగా ఎన్నికల ప్రచార పర్వం నువ్వా నేనా అన్నట్లు సాగింది. అధికార పార్టీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరానికి ఓటు వేయాలని సిఎం చంద్రబాబు నుంచి మంత్రులు, ఎంపీలు, ఎంఎల్‌ఎలు, జిల్లా, మండల, గ్రామానికి చెందిన కూటమి పార్టీల నాయకులు పెద్దఎత్తున ప్రచారం నిర్వహించారు. ఆడియో ఫోన్లు చేస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. పిడిఎఫ్ అభ్యర్థి డి.వి.రాఘవులు తరపున ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజాసంఘాలు, నిరుద్యోగులు పెద్దఎత్తున ప్రచారం నిర్వహించారు. చాప కింద నీరులా పిడిఎఫ్ అభ్యర్థి ప్రచారం సాగింది. టిడిపికి దీటుగా నువ్వానేనా అన్నట్లు పిడిఎఫ్ అభ్యర్థి ప్రచారం నిర్వహించారు. దీంతో పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలు గతంలో ఎన్నడూ లేనివిధంగా ఉత్కంఠ రేపుతున్నాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 3,14,984 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. దీనికోసం రెండు జిల్లాల పరిధిలో 456 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఏలూరు జిల్లాలో 62 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. మంగళవారం సాయంత్రంతో ఎన్నికల ప్రచారం ముగియనుండటంతో అధికార పార్టీ జిమ్మిక్కులకు దిగే అవకాశం ఉందనే ప్రచారం సాగుతోంది. అధికారులు నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలని అంతా కోరుతున్నారు.

డివి.రాఘవులును గెలిపించడమే కర్తవ్యం

ఉద్యోగ , ఉపాధ్యాయ, లాయర్, దళిత, ప్రజాసంఘాల నేతలు

భీమవరం : ఓట్లు అభ్యర్థిస్తున్న ఎంఎల్‌సి అభ్యర్థి రాఘవులు

ప్రజాశక్తి - భీమవరం

ప్రస్తుత పరిస్థితుల్లో శాసనమండలిలో పిడిఎఫ్ అవసరం ఎంతో ఉందని, ఈ నేపథ్యంలో పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి రాఘవులును గెలిపించుకోవాల్సిన కర్తవ్యం అందరిపైనా ఉందని పలువురు వక్తలు అన్నారు. భీమవరంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులుకు ఉద్యోగ, ఉపాధ్యాయ, లాయర్స్ సంఘాలు, దళిత సంఘాల నేతలు బలపర్చి సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా భీమవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి న్యూటన్ మాట్లాడుతూ నేటి రాజకీయాల్లో నైతిక విలువలు, నీతి నిజాయతీలు కరువయ్యాయన్నారు. నేటి సమాజంలో రాజకీయ నైతిక విలువలు కలిగిన పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుందర్‌కుమార్, కాంగ్రెస్ ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు రాజ్‌కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ హక్కులను కాలరాసేలా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జెఎన్‌వి.గోపాలన్, కె.రాజారామ్మోహన్‌రాయ్ మాట్లాడుతూ శాసనమండలిలో ప్రశ్నించే గొంతుగా ఉండాలంటే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. బ్యాలెట్ పేపర్లో 14వ నంబర్లో తొలి ప్రాధాన్యతా ఓటు వేసి దిడ్ల వీర రాఘవులును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై.రాము, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.విజయరామరాజు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు, ఉపాధ్యాయ జిల్లా నేతలు, ప్రజాసంఘాల జిల్లా నేతలు పాల్గొన్నారు.

భీమడోలు : పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి దిడ్ల వీర రాఘవులుకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు కోరారు. ఆయన సోమవారం రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావుతో కలిసి మండలంలోని అంబరుపేటలో పట్టభద్రులను కలిశారు. ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వివిధ పార్టీలు, సంఘాలు వీరరాఘవులుకు మద్దతుగా నిలిచినట్టు చెప్పారు. విజ్ఞులైన పట్టభద్రులు తమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న వీరరాఘవులుకు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

పాలకోడేరు : పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి దిడ్ల వీర రాఘవులును గెలిపించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కె.క్రాంతిబాబు పిలుపునిచ్చారు. సోమవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మోగల్లులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాంతిబాబు మాట్లాడుతూ యువత ఉపాధి కోసం మాట్లాడేది కేవలం పిడిఎఫ్ ఎంఎల్‌సిలు మాత్రమేనన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నేతలు పాలా వెంకటస్వామి, సైదులు లక్ష్మణ్ పాల్గొన్నారు.



భీమడోలు మండలంలో..

పెంటపాడు: దిడ్ల వీర రాఘవులుకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి ఎంఎల్‌సిగా గెలిపించాలని పలు సంఘాల నేతలు కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపవరపు రంగారావు, బంకూరు నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకుడు చిర్ల పుల్లారెడ్డి మాట్లాడారు.

శివరాత్రికి ప్రత్యేక ఆర్‌టిసి బస్సులు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఈ నెల 26వ తేదీ మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఎపిఎస్‌ఆర్‌టిసి ఆధ్వర్యాన జిల్లావ్యాప్తంగా ప్రసిద్ధ క్షేత్రాలకు బస్సులు నడపుతున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎన్‌విఆర్.వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏలూరు డిపో నుండి బలివే క్షేత్రానికి ఈ నెల 25వ తేదీ మధ్యాహ్నం నుండి 27వ తేదీ ఉదయం వరకు దాదాపు 40 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు పేర్కొన్నారు. ఆ రోజు ద్వారకాతిరుమల పాదయాత్రగా వెళ్లే యాత్రికుల సౌకర్యార్థం ద్వారకాతిరుమల నుండి ఏలూరు దాదాపు 25 బస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. వీరంపాలెంలోని స్ఫటిక శివలింగ దర్శనానికి ఏలూరు నుండి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు వివరించారు. పట్టిసీమకు జంగారెడ్డిగూడెం నుండి 36 బస్సులు, తాడ్వాయికి మూడు బస్సులు 25వ తేదీ మధ్యాహ్నం నుండి 27వ తేదీ ఉదయం వరకు ఏర్పాటు చేశామన్నారు. నూజివీడు డిపో నుండి బలివే క్షేత్రానికి 15 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు చెప్పారు. ప్రయాణికుల సంఖ్యను బట్టి ఇంకా బస్సులు పెంచుతామన్నారు.

కొల్లేరు సమస్యపై భరోసా కరువు..!

సిఎం, డిప్యూటీ సిఎంలతో ఎంపీ పుట్టా, ఎంఎల్‌ఎలు సమావేశం

జిరాయితీ, సొసైటీ భూములు 22 వేల ఎకరాలపై చర్చ

చెరువుల ధ్వంసం సమస్యను లేవనెత్తిన ప్రజాప్రతినిధులు

వెంటనే ఆపేలా చర్యలకు ప్రభుత్వం నుంచి దక్కని హామీ

సంబంధిత శాఖలతో మరో వారం, పది రోజుల్లో సమావేశమని ముక్తాయింపు

కొల్లేరు సమస్య శాశ్వత పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని మాటలతో సరి

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

కొల్లేరులో చెరువులకు గండ్లు కొడుతూ ధ్వంసం చేస్తున్న సమస్యకు ప్రభుత్వం నుంచి ఎటువంటి భరోసా లభించకపోవడంపై కొల్లేరు రైతులు తీవ్ర నిరాశలో మునిగిపోయారు. సుప్రీంకోర్టు ఆదేశాలంటూ అటవీశాఖ అధికారులు కొన్ని రోజులుగా చేపల చెరువులకు గండ్లు కొట్టడం కొల్లేరు రైతులకు నిద్రలేకుండా చేస్తోంది. చెరువులకు గండ్లు కొడితే తీవ్రంగా నష్టపోతామని, కొల్లేరు సరిహద్దులు సరిగా నిర్ణయించకపోవడంతో ఇప్పటికే జిరాయితీ, సొసైటీ భూములను సైతం కోల్పోయామని వాపోతున్నారు. ఇప్పుడు ఉన్న చెరువులకు గండ్లు కొడితే తాము రోడ్డున పడాల్సి వస్తుందని కొల్లేరు రైతులు ఘొల్లుమంటున్న పరిస్థితి ఉంది. దీనిపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో కొల్లేరును ఆనుకుని ఉన్న ఎంఎల్‌ఎలు డాక్టర్ కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, బడేటి రాధాకృష్ణయ్య, పత్సమట్ల ధర్మరాజు, టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు సోమవారం అమరావతి సచివాలయంలో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సమావేశంలో ఏలూరు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, మంత్రి కొలుసు పార్థసారధి సైతం పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులంతా కొల్లేరు రైతుల సమస్యలను, అక్కడి ఇబ్బందులను సిఎం, డిప్యూటీ సిఎం దృష్టికి తీసుకెళ్లారు. జిరాయితీ భూములు 15 వేల ఎకరాలు, సొసైటీ భూములు ఏడు వేల ఎకరాలు విడదీయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతిచ్చిందని, గత వైసిపి ప్రభుత్వం సర్వే చేసి హద్దులు నిర్ణయించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని తెలిపారు. ఆ కారణంగా కొల్లేరు ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం జరిగిందని ఎంపీ, ఎంఎల్‌ఎలంతా సిఎం, డిప్యూటీ సిఎంల దృష్టికి తీసుకెళ్లారు. కొల్లేరు ప్రాంత ప్రజల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని సమస్య పరిష్కారానికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని వీరంతా కోరారు. కొల్లేరు సమస్య శాశ్వత పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు ప్రజాప్రతినిధులు తెలిపారు. జిల్లా ప్రజాప్రతినిధులతో సిఎం, డిప్యూటీ సిఎం కొల్లేరు సమస్యపై సమగ్రంగా చర్చించినట్లు తెలుస్తోంది. సుప్రీంకోర్టు తీర్పునకు లోబడి కొల్లేరు ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. కొల్లేరు ప్రాంతంలో పర్యావరణానికి ఎలాంటి ముప్పు వాటిల్లకుండా, అక్కడి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగు న్యాయం చేయడానికి ప్రభుత్వపరంగా పూర్తి అండగా ఉంటామని సిఎం, డిప్యూటీ సిఎం చెప్పినట్లు ప్రజాప్రతినిధులు తెలిపారు.

చెరువుల ధ్వంసంపై మరోసారి సమావేశం

సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో కొల్లేరు ప్రాంతంలో అధికారులు చేపట్టిన చెరువుల ధ్వంసం ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేసే దిశగా న్యాయపరంగా ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారని ప్రజాప్రతినిధులు తెలిపారు. త్వరలో పర్యావరణ, అటవీశాఖల అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించి ప్రభుత్వం ఒక నిర్ణయానికి వస్తుందని హామీ ఇచ్చినట్లు తెలిసింది. చెరువుల ధ్వంసం నిలిపివేతకు ప్రభుత్వం భరోసా ఇస్తుందని ఆశించిన కొల్లేరు రైతులు తీవ్ర నిర్వేదంలో మునిగిపోయారు. అధికారులిచ్చిన నివేదిక ఆధారంగా కొల్లేరు ప్రాంత ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అక్కడి ప్రజలు ఎలాంటి ఆందోళనా చెందాల్సిన అవసరం లేదని సిఎం భరోసా ఇచ్చినట్లు ఎంపీ, ఎంఎల్‌ఎలు చెబుతున్నారు. కొల్లేరు ప్రాంత ప్రజలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందనే విషయాన్ని అక్కడి ప్రజలకు తెలియజేయాలని జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులకు సిఎం సూచించినట్లు తెలిపారు. కొల్లేరు సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారన్నారు.

పారదర్శకంగా పట్టభద్రుల ఎంఎల్‌సి ఓట్ల లెక్కింపు

ఓట్ల లెక్కింపులో అత్యంత జాగ్రత్త వహించాలి

ఎన్నికల పరిశీలకులు సిహెచ్.శ్రీధర్, రిటర్నింగ్ అధికారి కె.వెట్రిసెల్వి

కౌంటింగ్ శిక్షణను పరిశీలిస్తున్న కలెక్టర్, జెసి

ప్రజాశక్తి - ఏలూరు

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికల ఓట్ల లెక్కింపు పారదర్శకంగా జరిగేలా సంబంధిత అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఎన్నికల పరిశీలకులు సిహెచ్.శ్రీధర్ అన్నారు. స్థానిక సిఆర్‌రెడ్డి కళాశాల ఆడిటోరియంలో సోమవారం పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించిన శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశీలకులు సిహెచ్.శ్రీధర్ మాట్లాడుతూ ఎటువంటి పొరపాట్లకూ తావులేకుండా సజావుగా, ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకుని ఓట్ల లెక్కింపు ప్రక్రియ అంతా పారదర్శకంగా, సజావుగా జరిగేందుకు కౌంటింగ్ సిబ్బంది కృషి చేయాలన్నారు. ఎంఎల్‌సి ఓట్ల లెక్కింపు ప్రక్రియలో అనుసరించాల్సిన విధానం, ప్రాథమిక దశ ఓట్ల లెక్కింపు డీటైల్డ్ కౌంటింగ్, రిజెక్టెడ్, డౌట్‌ఫుల్ ఓట్లు, కౌంటింగ్ ఏజెంట్లు తదితర అంశాలపై కౌంటింగ్ సూపర్‌వైజర్లు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ మార్చి 3వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమవుతుందన్నారు. కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్లు ఉదయం ఆరు గంటలకే కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఈ ఎన్నికల్లో 35 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారన్నారు. మొత్తం 3,14,984 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సుమారు మూడు రోజులపాటు కొనసాగే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా షిఫ్టులవారీ ఓట్ల లెక్కింపు సిబ్బందిని నియమించామని చెప్పారు. దానికి అనుగుణంగా సిబ్బంది హాజరు కావాలన్నారు. ఓట్ల లెక్కింపునకు 28 టేబుల్స్, 17 రౌండ్లు నిర్వహించేందుకు ప్రతిపాదనలు పంపామన్నారు. కౌంటింగ్ ఏజెంట్ల విధులు, ప్రాథమిక దశ ఓట్ల లెక్కింపు డిటైల్డ్ కౌంటింగ్, రిజెక్టెడ్, డౌట్ ఫుల్ ఓట్లు, కౌంటింగ్ ఏజెంట్ల విధులు, బ్యాలెట్ బాక్సులు తెరవడం, బ్యాలెట్ పేపర్లు కట్టలు కట్టడం తదితర అంశాలపై కౌంటింగ్ అబ్జర్వర్లు, సూపర్‌వైజర్లు, సిబ్బందికి డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, మాస్టర్ ట్రైనీస్ శ్రీనివాస్, ఫణి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ప్రాక్టికల్‌గానూ ఓట్ల లెక్కింపు ప్రక్రియపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడి, డిఆర్‌ఒ వి.విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్‌డిఒ అచ్యుత అంబరీష్, డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, మైక్రోఅబ్జర్వర్లు, కౌంటింగ్ సూపర్‌వైజర్లు, ఓట్ల లెక్కింపు సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మాణాత్మక ప్రతిపక్షపాత్ర పోషిస్తాం

ఎవరు అధికారంలో ఉన్నా ప్రజా సమస్యలపై పోరాడతాం

ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడేందుకు కృషి

ప్రజాశక్తి ప్రతినిధితో పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా పిడిఎఫ్ ఎంఎల్‌సిలు నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తారని సిట్టింగ్ ఎంఎల్‌సి, కృష్ణా -గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావు తెలిపారు. 2007 నుంచి ఇప్పటి వరకు పిడిఎఫ్ ఎంఎల్‌సిలు ప్రజా సమస్యలపై శాసన మండలిలో రాజీలేని పోరాటం చేసి ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్టు తెలిపారు. రాజ్యాంగ విలువలకు కట్టుబడి నిజాయితీ, నిబద్ధతతో పని చేస్తున్నామని తెలిపారు. ఎవరు సిఎంగా ఉన్నా ప్రజలకు మేలు చేస్తే సమర్థిస్తామని, ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే వ్యతిరేకిస్తామని వెల్లడించారు. ప్రజాశక్తి ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలు తెలియజేశారు.

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు చేసిన కృషి?

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు కట్టుబడి జిఒ 117ను వ్యతిరేకించి 3,4,5 తరగతుల విలీనాన్ని వ్యతిరేకించాం. ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు అండగా నిలిచాం. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఇచ్చాపురం నుంచి హిందూపురం వరకు బడి కోసం బస్సు యాత్ర నిర్వహించాం. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడానికి సుదీర్ఘకాలం పోరాటం చేశాం. మున్సిపల్, ఎయిడెడ్, గురుకులాలు, మోడల్ స్కూల్స్, కస్తూర్బా విద్యాలయాల్లో ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రయోజనాలను కాపాడేందుకు వివిధ రూపాల్లో ఆందోళనలు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చాం.

డిఎస్‌సి పోస్టుల భర్తీకి చేసిన పోరాటం?

ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి డిఎస్‌సి ద్వారా నోటిఫికేషన్లు విడుదల చేయాలని శాసన మండలిలో అనేక మార్లు గత ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చాం. జాబ్ క్యాలెండర్ ఇవ్వాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశాం. ముఖ్యంగా ఉపాధ్యాయుల పోస్టు ల భర్తీకి నోటిఫికేషన్ల కోసం 2017 నుంచి 2024 వరకు అప్పటి ప్రభుత్వాలపై మండలిలో చర్చల ద్వారా ఎంతో ఒత్తిడి తెచ్చాం. దీని ఫలితంగా డిఎస్‌సి నోటిఫి కేషన్ ఒక రాజకీయ ఏజెండాగా ప్రధాన పార్టీలు చేపట్టే విధంగా కృషి చేశాం. ముఖ్యమంత్రి చంద్రబాబు డిఎస్‌సి ద్వారా 16,340 ఉపాధ్యా యుల పోస్టుల భర్తీకి తొలి సంతకం చేశారు. కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకుని వెంటనే ఈ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలి.

ఉద్యోగ, ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన పోరాటాలు?

రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల కోసం పిడిఎఫ్ అనేక పోరాటాలు చేస్తోంది. 2022 ఫిబ్రవరి 3న విజయవాడ బిఆర్‌టిఎస్ రోడ్డులో ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిర్వహించిన చారిత్రాత్మక పోరాటంలో పాల్గొన్నాం. ఎన్‌పిఎస్, సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్‌లను వ్యతిరేకిస్తూ జరిగిన ఉద్యమాల్లో పాల్గొని ఒపిఎస్ పునరుద్ధరణ కోసం అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాం. మండలిలో కూడా ఈ అంశాలపై చర్చల్లో పాల్గొని అప్పటి ప్రభుత్వాల తీరును ఎండగట్టాం.

కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు మేలు?

కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ జరిగిన అనేక పోరాటాల్లో నేరుగా పాల్గొని వారి డిమాండ్ల అమలుకు కృషి చేశాం. అలాగే అవుట్ సోర్సింగ్ ఉద్యో గులు, స్కీమ్ వర్కర్లు నిర్వహించిన అనేక ప్రజా పోరాటాల్లో పాల్గొన డమే కాకుండా నేరుగా శాసన మండలిలో ఆయా వర్కర్ల సమస్యల తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాం. కాంట్రాక్టు అధ్యాపకులు, 2008 డిఎస్‌సి, మినిమమ్ టైమ్ స్కేలు ఉపాధ్యాయులు, 1998 డిఎస్‌సి వారికి మినిమమ్ టైమ్ స్కేల్ డిమాండ్స్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరింపచేశాం. వైద్య ఆరోగ్యశాఖలో వివిధ విభాగాల్లో ఖాళీల భర్తీకి కృషి చేశాం. అంగన్‌వాడీ కార్యకర్తల ఉద్యమాలకు మద్దతు ఇచ్చి వారి తరుపున మండలిలో పోరాడాం. 42 రోజుల పాటు జరిగిన సమ్మెకు మద్దతు ఇచ్చాం. అలాగే ఆశావర్క ర్లు, సమగ్ర శిక్ష ఉద్యోగులు, మున్సిపల్ కార్మికుల తదితర ఉద్యోగ, కార్మిక వర్గాలకు అండగా నిలిచాం. వారి డిమాండ్ల సాధనకు కృషి చేశాం.

రైతాంగ సమస్యలపై పోరాటం?

ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాం. అలాగే మండలిలోనూ, జిల్లా పరిషత్, డిఆర్‌సి వేదికలపై కూడా రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశాం. ప్రధానంగా రైతులకు ఏటా ఎదురవుతున్న కల్తీ విత్తనాలు, ఎరువుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేశాం. కల్తీ విత్తనాలు కొని నష్టపోయిన రైతులకు పరిహారం ఇప్పించాం. కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డుల జారీలో అలసత్వం, 2011 కౌలు రైతు చట్టం రద్దుపై అనేక పోరాటాలు చేశాం. భూ యజమాని సంతకం లేకుండా కౌలు రైతులకు సిసిఆర్‌సిలు ఇవ్వాలని డిమాండ్ చేసి ఎక్కువ మంది రైతులకు కార్డులు అందేలా కృషి చేశాం.

నీటిపారుదల రంగానికి సంబంధించిన అంశాలు?

చెంతనే నాగార్జునసాగర్, కృష్ణా నది ఉన్నా ఇప్పటికీ తాగు, సాగు నీరులేక ఇబ్బంది పడుతున్న ప్రజల తరుపున అనేక ఉద్యమాలు నడిపాం. ప్రధానంగా పల్నాడులో వరికపూడిశెల ప్రాజెక్టు కోసం 20 ఏళ్లుగా ప్రతి సమావేశంలో ప్రస్తావిస్తున్నాను. గుంటూరు ఛానల్ విస్తరణ, పొడిగింపు ద్వారా 50 వేల ఎకరాలకు సాగునీరు, 50 గ్రామాలకు తాగునీరు అందించేందుకు ప్రభుత్వంపై ఇప్పటికి ఒత్తిడి తెస్తున్నాం. ఎన్‌టిఆర్ జిల్లాలో కిడ్నీ బాధితుల సమస్యల పరిష్కారం కోసం ఏ.కొండూరు, గంపలగూడెం మండలంలో పర్యటనలు చేసి సమస్య తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి స్వచ్ఛమైన నీటి సరఫరాకు చర్యలు తీసుకున్నాం. అలాగే గంపలగూడెం మండలం హైలెవెల్ బ్రిడ్జి నిర్మించాలని శాసన మండలిలో పోరాటం చేశాం.

పోలింగ్‌కు సన్నద్ధం కావాలి : కలెక్టర్

ప్రజాశక్తి - ఏలూరు

పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27న జరగనున్న పోలింగ్ ఏర్పాట్లకు సంబంధిత అధికారులు సర్వసన్నద్ధం కావాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. సోమవారం సాయంత్రం స్థానిక గౌతమి సమావేశ మందిరంలో పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లు, ఎన్నికల నిర్వహణ సంసిద్ధతపై జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డితో కలిసి ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలన్నారు. చెక్‌లిస్టు ప్రకారం ఎన్నికల సామగ్రి పంపిణీ పకడ్బందీగా జరగాలని, ఒకటికి రెండుసార్లు అన్నీ పరిశీలించుకోవాలన్నారు. ఇప్పటికే పోలింగ్ సిబ్బందికి రెండు విడతల శిక్షణ ఇచ్చామన్నారు. ఓటరు స్లిప్‌ల పంపిణీ, వెబ్‌కాస్టింగ్, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను కలెక్టర్ సమీక్షించారు. రిసెప్షన్ సెంటర్ వద్ద మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌కు మూడంచెల భద్రత ఏర్పాటు చేయాలన్నారు. ఓటు వేయడంపైనా ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్లకు సంబంధించి రోజూవారీ వచ్చే పోస్టల్ బ్యాలెట్లను ఎప్పటికప్పుడు స్ట్రాంగ్‌రూములో భద్రపర్చాలన్నారు. పోలింగ్ సిబ్బంది నియామకాలను మరోసారి పరిశీలించుకోవాలన్నారు. ఎన్నికలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులుంటే 1950 నెంబరుకు తెలియపర్చవచ్చన్నారు. మద్యం, నగదు పంపిణీ వంటి చర్యలకు పాల్పడితే సమాచారం అందించాలన్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి 456 పోలింగ్ కేంద్రాలకు 71 జోన్లకు జోనల్ అధికారులను, 99 మంది రూట్ అధికారులను నియమించారన్నారు. ఏలూరు సిఆర్‌రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. అక్కడ ఎన్నికల సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్‌ఒ వి.విశ్వేశ్వరరావు, ఎఎస్‌పి ఎన్.సూర్యచంద్రరావుతోపాటు పలువురు ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ఆప్కాస్‌ను రద్దు చేయాలని ఆందోళన



చింతలపూడిలో..

జంగారెడ్డిగూడెంలో..

ప్రజాశక్తి - చింతలపూడి

ఆప్కాస్‌ను రద్దు చేసి మున్సిపాల్టీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది జీతాల బాధ్యతను కాంట్రాక్టు ఏజెన్సీలకు అప్పగించాలనే ప్రభుత్వ ఆలోచన వెంటనే విరమించుకోవాలని, ఆప్కాస్‌ను కొనసాగించాలని సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యాన స్థానిక నగర పంచాయతీ కార్యాలయం వద్ద కార్మికులు సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం కమిషనర్ పావనికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌వి.సత్యనారాయణ, ఎఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి తోర్లపాటి బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆప్కాస్ విధానం ద్వారా మున్సిపల్ కార్మికులకు జీతాలు ఒకటి లేదా రెండో తేదీనే అందేవన్నారు. కాంట్రాక్ట్ ఏజెన్సీలకు ఈ బాధ్యతను అప్పగించడం వల్ల జీతాలు రెండు, మూడు నెలలు ఆలస్యమయ్యే అవకాశం ఉందని, అదే విధంగా పిఎఫ్, ఇఎస్‌ఐ విషయంలోనూ ఇబ్బందులు ఉంటాయని తెలిపారు. ధర్నాకు సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, ఎఐటియుసి నేత చేపల శ్రీనివాసరావు మద్దతు తెలిపారు. పారిశుధ్య కార్మికులు వెలగాడి అనురాధ, వెలగాడి పద్మ, వడిత్య బాలు, చిన్నయ్య, వలి, మరి దాసు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: ఆప్కాస్ విధానాన్ని రద్దు చేయొద్దని కోరుతూ స్థానిక మున్సిపల్ కార్మికులు సుమారు 60 మంది సిఎం చంద్రబాబుకు సోమవారం పోస్టుకార్డులు పంపారు. తక్షణం ఆప్కాస్ రద్దు యోచన విరమించుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

నేటితో ఎన్నికల ప్రచారానికి తెర

ముగియనున్న పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం

పోలింగ్ కేంద్రాల సమీపంలో మద్యం దుకాణాలు రెండు రోజులు బంద్

పకడ్బందీగా ఎన్నికల ఏర్పాట్లు, నేడు ఎన్నికల సామగ్రి పంపిణీ

ఉత్కంఠ రేపుతున్న ఎన్నికల సమరం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం ఐదు గంటలతో ముగియనుంది. మరో 48 గంటల్లో ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుండటంతో ఎన్నికల పోరు ఉత్కంఠ రేపుతోంది. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు. మంగళవారం ఎన్నికల సామగ్రిని సిబ్బందికి అందించే ప్రక్రియ జరగనుంది. మంగళవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఎన్నికల రోజు 27వ తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకూ పోలింగ్ కేంద్రాల సమీపంలో మద్యం దుకాణాలను మూసివేయాలని ఎన్నికల అధికారి, కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాలు జారీ చేశారు. జనవరి 29న ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఫిబ్రవరి మూడో తేదీన నోటిఫికేషన్ విడుదల చేయడంతో నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. ఫిబ్రవరి పదో తేదీ వరకూ నామినేషన్ల ప్రక్రియ సాగింది. 13న విత్‌డ్రాల పర్వంతో నామినేషన్ల ఘట్టం ముగిసింది. మొత్తం 35 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. కొద్దిరోజులుగా ఎన్నికల ప్రచార పర్వం నువ్వా నేనా అన్నట్లు సాగింది. అధికార పార్టీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరానికి ఓటు వేయాలని సిఎం చంద్రబాబు నుంచి మంత్రులు, ఎంపీలు, ఎంఎల్‌ఎలు, జిల్లా, మండల, గ్రామానికి చెందిన కూటమి పార్టీల నాయకులు పెద్దఎత్తున ప్రచారం నిర్వహించారు. ఆడియో ఫోన్లు చేస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. పిడిఎఫ్ అభ్యర్థి డివి.రాఘవులు తరఫున ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజాసంఘాలు, నిరుద్యోగులు పెద్దఎత్తున ప్రచారం నిర్వహించారు. చాప కింద నీరులా పిడిఎఫ్ అభ్యర్థి ప్రచారం సాగింది. టిడిపికి దీటుగా నువ్వానేనా అన్నట్లు పిడిఎఫ్ అభ్యర్థి ప్రచారం నిర్వహించారు. దీంతో పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలు గతంలో ఎన్నడూ లేనివిధంగా ఉత్కంఠ రేపుతున్నాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 3,14,984 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. దీనికోసం రెండు జిల్లాల పరిధిలో 456 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఏలూరు జిల్లాలో 62 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. మంగళవారం సాయంత్రంతో ఎన్నికల ప్రచారం ముగియనుండటంతో అధికార పార్టీ జిమ్మిక్కులకు దిగే అవకాశం ఉందనే ప్రచారం సాగుతోంది. అధికారులు నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలని అంతా కోరుతున్నారు.

పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావును గెలిపించండి

ప్రజాసంఘాల విస్తృత ప్రచారం

కలిదిండిలో..

ప్రజాశక్తి - కలిదిండి

కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో ఉపాధ్యాయ, ఉద్యోగ, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, పెన్షనర్లు, కార్మిక, కర్షక, మహిళా తదితర సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావుకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎ.రవి కోరారు. మండలంలోని గుర్వాయిపాలెం, సంతోషపురం, భాస్కరరావుపేట గ్రామాల్లో ప్రజాసంఘాల నాయకులతో కలిసి గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి లక్ష్మణరావును గెలిపించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. శాసనమండలిలో అన్ని తరగతుల ప్రజల సమస్యలపై ప్రశ్నించడంతోపాటు ప్రజా ఉద్యమాలకూ లక్ష్మణరావు అండగా నిలిచారని, సామాన్యుల గొంతు మండలిలో వినిపించేందుకు కెఎస్.లక్ష్మణరావుకు ప్రథమ ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు ఎస్.మహంకాళిరావు, జక్కుల మహేష్, వి.భాస్కరరావు, బి.రామనాగేంద్రం, జి.అనిల్‌కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆగిరిపల్లిలో..

మండవల్లి: నిరంతరం ప్రజాసేవకు అంకితమై ప్రజా సమస్యలపై పని చేసే పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ కోరారు. మండలంలోని సింగనపూడిలో కెఎస్.లక్ష్మణరావును గెలిపించాలని సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల గొంతు లక్ష్మణరావు అని అన్నారు. సమస్యలపై శాసనమండలిలో ప్రజల గొంతు వినిపించడంతోపాటు నిరుద్యోగులు, రైతులు, కార్మికులు, అన్ని తరగతుల ప్రజల సమస్యలపై ప్రత్యక్ష ఉద్యమాల్లో పాల్గొని పోరాటం చేసే వ్యక్తి లక్ష్మణరావు అని గుర్తు చేశారు. లక్ష్మణరావు గెలుపు చారిత్రాత్మక అవసరమని గుర్తు చేశారు. మొదటి ప్రాధాన్యతా ఓటును లక్ష్మణరావుకు వేసి గొప్ప మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పక్కిరి దావీదు, బొడ్డు చింతయ్య, జేమ్స్ పౌలు తదితరులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: కృష్ణా, గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సిగా పోటీ చేస్తున్న పలు ప్రజాసంఘాలు బలపర్చిన పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావుకు ప్రథమ ప్రాధాన్యతా ఓటును వేసి గెలిపించాలని ప్రజాసంఘాల ఆధ్వర్యాన మండలంలోని సీతారామపురం, నూగొండపల్లి, తోటపల్లి, ఈదర, సింహాద్రి అప్పారావుపేట గ్రామాల్లో పర్యటించి, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు చాకిరి శివనాగరాజు, ముత్యాల నరేష్ పాల్గొన్నారు.

ఆర్‌జియుకెటిలో వర్క్‌షాపులు ప్రారంభం

నూజివీడు టౌన్ : ఆర్‌జియుకెటి నూజివీడులో టెక్నికల్ ఈవెంట్‌లో భాగంగా ఎంఎంఇ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్, సిములేషన్ ప్రాసెస్‌తో వర్క్ షాపును ప్రారంభించారు. ఆర్‌జియుకెటి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ బి.లక్ష్మణరావు విద్యార్థులను సంబోధిస్తూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డీన్ అకాడమిక్ డాక్టర్ ఎస్.విరంజీవి మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్‌లో విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని ప్రోత్సహించారు. ఎంఎంఇ హెచ్‌ఒడి డాక్టర్ బి.వెంకటేశ్వర్లు విద్యార్థులను ఉద్దేశించి ఉద్యోగ అవకాశాలు మెరుగుపరచుకోవాలని తెలిపారు. ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ కె.గురువిద్యాధి (హైదరాబాద్ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ ఎంఎంఇ) డాక్టర్ మోహన్ మురళీకృష్ణ (బాబీ పాట్నా ఎంఎంఇ సహ ఆచార్యులు) అధునాతన మెటీరియల్ కోసం గణన పద్ధతులు, అనుకరణ సాధనాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ దుర్గబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రంలో తనిఖీలు

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

మండలంలోని అన్నవరంలో రైతు సేవ కేంద్రాన్ని జిల్లా వ్యవసాయాధికారి షేక్ హబీబ్ భాష, నూజివీడు సహాయ వ్యవసాయ సంచాలకులు జి.విద్యాసాగర్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతు సేవా కేంద్రంలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ విధానాన్ని పరిశీలించి మండల వ్యవసాయాధికారి ఎ.చాముండేశ్వరిని రైతుల వివరాలు, నమోదు గురించి అడిగి తెలుసుకున్నారు. అన్నవరం గ్రామంలో 488 రికార్డులకు 388 రికార్డులు పూర్తి చేసినట్లు మండల వ్యవసాయ అధికారి చాముండేశ్వరి తెలిపారు. జిల్లా వ్యవసాయాధికారి రైతు సేవ కేంద్ర సిబ్బందికి పలు సూచనలు చేశారు.

వివి.మాధవరావు సేవలు ఆదర్శప్రాయం

ప్రజాశక్తి - భీమడోలు

మండలాభివృద్ధికి విశేష కృషి చేసిన గుండుగొలను గ్రామస్తులు వివి.మాధవరావు సేవలు ఇతరులకు ఆదర్శప్రాయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. భీమడోలు తొలి మండల పరిషత్ అధ్యక్షులుగా, ఆ తర్వాత జెడ్‌పిటిసి సభ్యులుగా, ఆప్కో భీమడోలు మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా పని చేసిన వ్యాల్లా వెంకట మాధవరావు ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని గుండుగొలనులో సోమవారం ఆయన కుటుంబ సభ్యులు రామన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు ఎంఎల్‌ఎ పత్సమట్ల ధర్మరాజు, సోదరులు భీమరాజుతోపాటు, జనసేన పార్టీ నాయకులు మావుళ్లపల్లి కాశీ బాబు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

వీల్‌చైర్స్, వాకర్స్ అందజేత

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

మానసిక వైకల్యం కల్గిన పిల్లలకు మానవతా దృక్పథంతో వీల్ చైర్స్‌ను, వాకర్స్‌ను అందించడం ఎంతో అభినందనీయమని, దాతలు అందించిన సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆగిరిపల్లి ఎంఇఒ కె.ఆనంద్‌కుమార్ అన్నారు. ఆగిరిపల్లి మెయిన్ పాఠశాలలో ఉన్న భవితకేంద్రంలో విజయవాడకు చెందిన ప్యూర్ (పీపుల్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ ఎడ్యుకేషన్)ఆధ్వర్యంలో పది మంది మానసిక వైకల్యం కల్గిన పిల్లలకు పది వీల్ చైర్స్, రెండు వాకర్స్‌ను వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో ప్యూర్ సంస్థ ప్రతినిధి డి.అంకరాజు, ప్రధానోపాధ్యాయులు డి.విజయదుర్గ, భవితకేంద్ర ప్రత్యేక ఉపాధ్యాయులు కె.సూర్యనారాయణ, బి.రజిని, మానసిక వైకల్యం గల పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్' అమలు చేయాలి

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని మందా కృష్ణమాదిగ రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు డిమాండ్ చేశారు. ఏలూరులోని జాబిల్లి కన్వెన్షన్ సెంటర్‌లో ఎస్‌సి సంఘాల జెఎసి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు ఎప్పటిలోగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి మాలలకు, మాదిగలకు అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. నగరంలో నిర్మిస్తున్న మాలల భవనానికి రాజ్యసభ సభ్యుల నిధుల నుంచి రూ.40 లక్షల నిధులను మంజూరు చేయాలని ఎస్‌సి సంఘాల జెఎసి నేతలు ఎంపీకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో దళిత జెఎసి నాయకులు ఉదరగొండి చంద్రమౌళి, వల్లం ప్రసాద్, మెండెం సతీష్, నూకపెయ్యి సుధీర్, నూకపెయ్యి కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు వీడ్కోలు సభ

ప్రజాశక్తి - ముసునూరు

పదో తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని యుటిఎఫ్ నాయకులు రాంబాబు అన్నారు. మండలంలోని చెక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు తొమ్మిదో తరగతి చదివే విద్యార్థులు వీడ్కోలు సభను నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులు ఎంతో భావోద్వేగంగా వారి అనుభవాలను పంచుకున్నారు. చెక్కపల్లి పాఠశాలలో గడిపిన కాలం స్వర్ణయుగంగా పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బాస్, చెక్కపల్లి వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ పల్లి రామచంద్రరావు, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ పద్మ కిషోర్, రాజశేఖర్, సత్యనారాయణ, జోసెఫ్, కళాధర్, రాంబాబు, పద్మావతి, పద్మలత పాల్గొన్నారు

నేరాలు - ఘోరాలు

స్పా కేసులో నిందితుడు అరెస్టు

14 రోజుల రిమాండ్

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ఏలూరు స్పా కేసులో ఎ ఫోర్ నిందితుడిగా ఉన్న నిడదవోలు భానుప్రసాద్‌ను రెండో పట్టణ పోలీసులు అరెస్టు చేసి న్యాయమూర్తి వద్ద హాజరు పరిచారు. న్యాయమూర్తి అతనికి 14 రోజుల రిమాండ్ విధించారు. నాగార్జున అనే వ్యక్తి ఏలూరు నగరంలోని ఆర్‌ఆర్.పేట ప్రాంతంలో ఒక స్పాను నిర్వహిస్తున్నాడు. స్పా ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్నారని సమాచారాన్ని పోలీసులు అందుకున్నారు. ఈ నెల 11వ తేదీ రాత్రి ఈ స్పా సెంటర్‌పై రెండో పట్టణ పోలీసులు దాడి చేసి అక్కడ వ్యభిచారం చేస్తున్న వారిని నేరుగా పట్టుకున్నారు. ఈ స్పా సెంటర్ నిర్వాహకుడు నాగార్జున అతని భార్యతోపాటు దివ్య అనే మరో మహిళను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే నాగార్జున మాత్రం పోలీసులకు నేను మామూలు ఇస్తుంటే నాపై దాడులు ఏంటని పోలీసులను ప్రశ్నించాడు. దీంతో పోలీసులు అతని వద్ద స్టేట్‌మెంట్ తీసుకున్నారు. స్టేట్‌మెంట్‌లో ఉన్న అంశాల ప్రకారం ఆరోజు ప్రైమ్ నైన్ జిల్లా ప్రతినిధిగా పనిచేస్తున్న నిడదవోలు భానుప్రసాద్, జిల్లా కెమెరామెన్‌గా పనిచేస్తున్న మద్దు నరేంద్రబాబు ఇరువురు కలిసి స్పా సెంటర్ నిర్వాహకుడిని బెదిరించి అతని వద్ద రూ.25 వేలను ఫోన్ పే చేయించుకున్నట్లు అతను తెలిపాడు. అంతే కాకుండా పోలీసులు ఎవరు ఈ స్పా సెంటర్‌పై రైడ్ చేయకుండా ఉండేందుకు తాను సహాయ సహకారాలు అందిస్తానని అతనికి భరోసా ఇచ్చాడు. హఠాత్తుగా పోలీసులు వచ్చి ఇలా స్పా సెంటర్‌పై రైడ్ చేయడంతో అతను పోలీసులను ఇలా ప్రశ్నించినట్లు తన స్టేట్‌మెంట్‌లో తెలిపాడు. దీంతో పోలీసులు ఎ 4గా భానుప్రసాద్, ఎ 5గా నరేంద్రను ఈ కేసులో పొందుపరిచారు. తమపై కేసు నమోదైందన్న విషయాన్ని తెలుసుకున్న ఇరువురు పరారీలో ఉన్నారు. స్పా సెంటర్ నిర్వాహకుడు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం పోలీసుల సహాయ సహకారాలు ఉన్నాయని, పోలీసులు కూడా మామూలు వసూలు చేస్తున్నారన్న వార్తలు సోషల్ మీడియాలో గుప్పుమన్నాయి. పోలీసులు నిజంగానే డబ్బులు తీసుకున్నారని, అందుకే నిందితులు పారిపోయారని మాటలు వినిపించాయి. అప్పటి నుంచి పోలీసులు ఈ కేసును ఛాలెంజింగ్‌గా తీసుకుని తమపై వస్తున్న వార్తలు అవాస్తవమని నిరూపించుకునేందుకు తమ స్థాయిలో కృషి చేశారు. ఇందుకు జిల్లా ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్‌తో పాటు ఏలూరు డిఎస్‌పి శ్రావణ్ కుమారులు సంయుక్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఎట్టకేలకు ఎ4గా ఉన్న భానుప్రసాద్‌ను సోమవారం రాత్రి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. న్యాయమూర్తి ముందు హాజరుపర్చగా 14 రిమాండ్ విధించారు.

నాటుసారా స్థావరంపై దాడి

ప్రజాశక్తి - చింతలపూడి

చింతలపూడి ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని టి.నరసాపురం మండలం తెడ్లం గ్రామంలో నాటుసారా స్థావరాలపై సోమవారం దాడులు చేసినట్లు ఎక్సైజ్ సిఐ పి.అశోక్ తెలిపారు. ఈ దాడిలో నామవరం గ్రామంలో కటారి యేసుకు సంబంధించిన ప్లాస్టిక్ డ్రమ్ముల్లో నిల్వ ఉంచిన 200 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి, ఐదు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అతనిపై పరారీ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో చింతలపూడి ఎక్సైజ్ ఎస్ఐలు ఆర్‌విఎల్.నరసింహారావు, అబ్దుల్ ఖలీల్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

జిల్లా స్థాయి పోటీలకు గుడిపాడు విద్యార్థులు

ప్రజాశక్తి - ముసునూరు

సబ్‌జోన్ ఆటల పోటీల్లో గుడిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు ప్రథమ స్థానంలో నిలిచారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిఎస్-ఎల్‌వి.నిర్మలాదేవి తెలిపారు. గత రెండు రోజుల నుంచి డివిజన్ పరిధిలోని పోటీలు ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించగా నాలుగు మండలాల నుంచి ప్రతిభ కనబరిచిన వారిలో తమ గుడిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు జిల్లా స్థాయికి ఎంపికయ్యారన్నారు. జిల్లా స్థాయిలో ఆడేందుకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఈ విద్యార్థినులను ఆ పాఠశాల స్థల దాత ర్యాయంకల రామారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

అంగన్వాడీలకు శిక్షణ

ప్రజాశక్తి - పోలవరం

పోలవరంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అంగన్వాడీల 120 రోజుల జ్ఞాన జ్యోతి శిక్షణా కేంద్రాన్ని ప్రథమ స్టేట్ ట్రైనింగ్ అసోసియేట్ పి.చిన్నిబాబు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన శిక్షణా కార్యక్రమంలో నేర్చుకుంటున్న విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారు తయారు చేసిన అభ్యాసన సామగ్రిని పరిశీలించారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌పిలు మూర్తి, వజీర్, స్వామి అయ్యప్ప, సూపర్‌వైజర్లు రాణి, మాధవి, విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు కె.లక్ష్మీకాంతం పాల్గొన్నారు.

అన్నదానానికి రూ.25 వేలు వితరణ

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

మండల పరిధిలోని రాజవరం గ్రామంలో జరుగుతున్న రాజవర ప్రసాదమాత ఉత్సవాలను పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం నిమిత్తం రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి వితరణగా అందించిన రూ.25 వేల నగదును టిడిపి మండల నాయకులు పిన్నమరెడ్డిపల్లి గ్రామ సర్పంచి జాలా భూషణానికి సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆరేపల్లి శ్రీనివాసరావు, నక్కనబోయిన వేణు, దొండపాటి ఏసుపాదం, రొంపిచర్ల గిరిధర్, మొర్ల నాగరాజు, బిజెపి అధ్యక్షులు కొవ్వలి బాబూరావు పాల్గొన్నారు.

విద్యారంగానికి నిధులు కేటాయించాలి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.భాస్కర్, ఎం.వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. పట్టణంలో జరిగిన పిడిఎస్‌యు రాష్ట్ర కార్యవర్గ సమావేశం సందర్భంగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ వైపు తీసుకెళ్తున్నాయన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి ఎనిమిది నెలలు కావస్తున్నా విద్యా రంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. పేద విద్యార్థులకు పెను శాపంగా ఉన్న జిఒ 77ను రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

హాస్టల్ భవన మరమ్మతులకు నిధులు మంజూరు

ప్రజాశక్తి - ముదినేపల్లి

ముదినేపల్లిలోని ప్రభుత్వ ఎస్‌సి కళాశాల స్థాయి బాలుర వసతి గృహం భవనం మరమ్మతులకు ఎట్టకేలకు నిధులు మంజూరయ్యాయి. ఈ వసతి గృహం మరమ్మతులతో పాటు మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం రూ.4.5 లక్షల నిధులు మంజూరు చేసింది. ఏడాదిగా మూతపడిన ఈ వసతి గృహం తిరిగి తెరుచుకోనుంది. త్వరలో వసతి గృహం మరమ్మతు పనులు ప్రారంభించనున్నట్లు వార్డెన్ అప్పలస్వామి తెలిపారు. రానున్న విద్యా సంవత్సరం నుంచి హాస్టల్లో విద్యార్థుల అడ్మిషన్లు ప్రారంభమవుతాయి. 30 మంది కళాశాల విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించనున్నారు.

చెరువుల్లో చేప పిల్లల విడుదల

చింతలపూడి :రెవెన్యూ శాఖ పర్యవేక్షణలో మత్స్య శాఖాధికారులు సోమవారం తమ్మిలేరులోకి చేప పిల్లలు విడుదల చేసినట్లు జిల్లా మత్స్య శాఖాధికారి నాగలింగాచార్యులు తెలిపారు. తమ్మిలేరు రిజర్వాయర్‌లో మూడు లక్షలు, చింతలపూడి పెద్ద చెరువులో 50 వేలు, ఎండపల్లిలోని లింగసముద్రం చెరువులో 1.20 లక్షల పిల్లలను విడుదల చేసినట్లు తెలిపారు. అసిస్టెంట్ డైరెక్టర్ నరసయ్య, చింతలపూడి డిప్యూటీ తహశీల్దార్ షకిలున్నిసా, ఫిషరీస్ ఇన్‌స్పెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ ప్రక్రియకు సహకరించాలి

అభ్యర్థులతో కలెక్టర్ వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

ఈ నెల 27వ తేదీ గురువారం జరిగే పోలింగ్ ప్రక్రియ అంతా సజావుగా జరిగేందుకు అభ్యర్థులు సహకరించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి కోరారు. ఉమ్మడి తూర్పు- పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నిక సంబంధించి సోమవారం ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల పోటీల్లో నిలిచిన అభ్యర్థులతో ఆమె సమావేశం నిర్వహించారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి అధికారి యంత్రాంగం చేసిన ఏర్పాట్లను, సూచనలను అభ్యర్థులకు వివరించారు. పట్టభద్రుల ఎంఎల్‌సి పోలింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ నెల 27వ తేదీ గురువారం ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరిగే పోలింగ్ ప్రక్రియలో 3,14,984 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారని, ఇందుకు 456 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు. జిల్లాలో 42,282 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు 66 పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేశామన్నారు. అభ్యర్థులు ప్రచారం పోలింగ్‌కు 48 గంటల ముందు ముగించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకునే వారు పోస్టుద్వారా రిటర్నింగ్ అధికారి వారు సరఫరాచేసిన కవర్‌తో మాత్రమే పంపాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు సమీపంలో ఉన్న మద్యం దుకాణాలను, బార్లను ఈ నెల 25వ తేదీ సాయంత్రం నాలుగు గంటల నుంచి 27వ తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకు డ్రై డేగా పాటించి తప్పనిసరిగా మద్యం దుకాణాలను మూసి ఉంచాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామన్నారు. పోలింగ్ ప్రక్రియ అనంతరం బ్యాలెట్ బాక్సులను పెదపాడు మండలం వట్లూరులోని సిఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపర్చనున్నట్లు తెలిపారు. మార్చి మూడో తేదీన ఓట్ల లెక్కింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపునకు 28 టేబుల్స్, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు ఒక టేబుల్ కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ కౌంటింగ్ ఏజెంట్ల నియామకాన్ని ఈ నెల 25కల్లా జాబితా అందిస్తే అనంతరం పోలీసు విచారణ చేపట్టి పాస్‌లు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.విశ్వేశ్వరరావు, పలువురు అభ్యర్థులు పాల్గొన్నారు.

కేన్సర్ బాధితుడికి 'మానవత' సాయం

ప్రజాశక్తి - భీమడోలు

సేవా కార్యక్రమాల్లో మానవత సభ్యులు

స్వచ్ఛంద సంస్థ మానవత భీమడోలు శాఖ ఆధ్వర్యంలో నెలవారీ కార్యక్రమంలో భాగంగా కురెళ్లగూడెం గ్రామానికి చెందిన కేన్సర్ వ్యాధిగ్రస్తునికి చికిత్స నిమిత్తం రూ.మూడు వేల ఆర్థిక సాయాన్ని, నిత్యావసర వస్తువులు, దుస్తులు అందించినట్లు శాఖ అధ్యక్షులు గుడివాడ సీతారామాంజనేయులు తెలిపారు. కురెళ్లగూడెంలో ఆయన అధ్యక్షతన శాఖ నెలవారి సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖ ఛైర్మన్ గుళ్ల నూకరాజు గత నెలలో సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. వచ్చేనెల కార్యక్రమంలో భాగంగా శాఖ ద్వారా అమలు చేస్తున్న విద్యా జ్యోతి కార్యక్రమం ద్వారా ఇంజినీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్న వడ్లపట్ల గ్రామానికి చెందిన విద్యార్థినికి ఫీజు నిమిత్తం నగదు రూపేణా సహాయాన్ని అందజేయమన్నామన్నారు. ఇదే క్రమంలో పేదరికం కారణంగా కుటుంబ పోషణా భారంగా మారిన కుటుంబానికి ఆర్థిక సహాయం, నిత్యావసర వస్తువులు దుస్తులు భీమడోలుకు చెందిన శ్రీ సాయిరాం క్లాత్ సౌజన్యంతో అందించనున్నట్లు శాఖ అధ్యక్షుడు తెలిపారు. అనంతరం కురెళ్లగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యం కారణంగా చనిపోయిన శాఖ సభ్యుల కుటుంబాన్ని శాఖ సభ్యులు పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులను సమర్పించారు.

రామకృష్ణ సేవా సమితి ఆశ్రమంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి - నూజివీడు టౌన్


వైద్య శిబిరంలో వృద్ధులు

పట్టణంలోని రామకృష్ణ సేవా సమితి ఆశ్రమంలో సోమవారం తిరివీధి లక్ష్మీరామారావు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు పంద్రంకి వెంకట సత్యనారాయణ మూర్తి, బ్రహ్మచారి భాస్కరన్, లయన్ పి.కృష్ణప్రసాద్ మాట్లాడుతూ వృద్ధులకు ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అందరికీ ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందించినట్లు తెలిపారు. సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, యువ న్యాయవాది తిరివీధి కృష్ణ అవకాశం ఉన్నంతవరకు ప్రతినెలా కూరగాయలు, న్యూట్రిషన్ ఫుడ్ వితరణగా అందిస్తున్నట్లు చెప్పారు. తన మిత్రులతో కూడా రామకృష్ణ సేవా సమితికి వితరణ చేసేలా ప్రోత్సహించడం అభినందనీయమన్నారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ధర్నా

ప్రజాశక్తి - చింతలపూడి

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ కార్యాలయం వద్ద బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చేపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, రూ.42 వేల పెండింగ్ క్లెయిమ్స్‌ను తక్షణం పరిష్కరించాలని ఈ బడ్జెట్ సమావేశాల్లో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి తోర్లపాటి బాబు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. ఈ ధర్నాలో భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు జూపూడి వసంత, ఎస్‌కె.సుభానికృష్ణ, ఎలక్ట్రికల్ యూనియన్ నాయకులు కోరాడ హరిబాబు, కాగితాల రామకృష్ణ, ఎస్‌కె.రషీద్, పూడి రాజా, హరిహరన్ పాల్గొన్నారు.

ఆప్కాస్‌ను రద్దు చేయొద్దని ధర్నా

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం పురపాలక సంఘాల్లో, నగరపాలక సంస్థల్లో, నగర పంచాయతీల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగ, సిబ్బందికి ఆప్కాస్ విధానాన్ని రద్దు చేస్తే నేరుగా ఆయా సంస్థల ద్వారా జీతాలు చెల్లించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు, ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ.అప్పలరాజు డిమాండ్ చేశారు. ఎఐటియుసి అనుబంధ ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర పిలుపులో భాగంగా సోమవారం ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా చేసి కార్యాలయం మేనేజర్ మూర్తికి మెమోరండం సమర్పించారు. ధర్నాలో శ్రీనివాసరావు, అప్పలరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం పాత కాంట్రాక్ట్ విధానాన్ని రద్దుచేసి ఆప్కాస్ ప్రవేశపెట్టిందని, దాని ద్వారా ప్రతినెలా ఒకటి, రెండు తారీకుల్లో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగ సిబ్బందికి వేతనాలు వస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం ఆప్కాస్‌ను రద్దుచేసి మళ్లీ పాత కాంట్రాక్టు విధానాన్ని తీసుకురావడానికి సన్నాహాలు చేస్తుందని, కాంట్రాక్ట్ విధానం వస్తే మళ్లీ అవుట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ సిబ్బంది ఇబ్బందులు పడతారన్నారు. ఆప్కాస్‌ను రద్దు చేస్తే ముందు అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. రెగ్యులర్ ఉద్యోగ సిబ్బందికి బకాయి పడ్డ మూడేళ్ల సరెండర్ లీవ్‌ను, మూడు డిఎలను తక్షణమే చెల్లించాలని వారు కోరారు. మున్సిపల్ ఉద్యోగ సిబ్బంది చేస్తున్న ధర్నాకు మద్దతుగా ఎఐటియుసి, సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి - ముసునూరు

ఈ నెల 24వ తేదీ నుంచి 27వ తేదీ వరకు మహాశివరాత్రి ఉత్సవాల వేడుకల నిర్వహణకు అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా నుంచి, ఆంధ్ర రాష్ట్రంలోని ఏలూరు, ఎన్‌టిఆర్, కృష్ణ, గుంటూరు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాల నుంచి సుమారు రెండు లక్షలకు పైగా యాత్రికులు వస్తారని అంచనా. ఉన్నతాతాకారులు నూజివీడు, ఏలూరు, సత్తుపల్లి ఆర్‌టిసి డిపోల నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నారు.

ఏలూరు జిల్లాగా ఏర్పడిన తర్వాత ద్వితీయ కళ్యాణోత్సవంగా ఈ నెల 24వ తేదీ నుంచి 27వ తేదీ వరకు మూడు రోజుల పాటు మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి పామర్తి సీతారామయ్య, తహశీల్దార్ (నోడల్ అధికారి) కె.రాజకుమార్, ఎంపిడిఒ జి.రాణి, నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్‌రాజ్, డిఎస్‌పి డిఎన్‌వివి.ప్రసాద్, ఎస్‌పి.ప్రతాప్‌శివకిషోర్, ఎస్ఐ ఎం.చిరంజీవి పర్యవేక్షణలో పటిష్టంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పలు రకాల దుకాణాలు, వినోదం కోసం ఆలయ ప్రాంగణంలో సంస్కృతి కార్యక్రమాలు, రంగులు రాట్నం ఇలా పలు ఏర్పాట్లు చేశారు.

పట్టిసీమ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

పోలవరం : పట్టిసీమ ఉత్సవాలకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని ఉత్సవ కమిటీ ఛైర్మన్, జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ ఎంవి.రమణ తెలిపారు. సోమవారం సాయంత్రం పట్టిసీమ వద్ద ఉన్న రివర్ ఇన్ అతిథి గృహంలో పోలవరం డిఎస్‌పి ఎం.వెంకటేశ్వరరావు, తహశీల్దార్ సాయి రాజు, సిఐ బాల సురేష్ బాబు, ఎస్ఐ పవన్ కుమార్‌తో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్‌డిఒ మాట్లాడుతూ పట్టిసీమ ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఉత్సవాలకు వచ్చే యాత్రికులు ప్రశాంతంగా దైవ దర్శనం చేసుకుని తమ గమ్యాలకు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వెళ్లే నడకదారిలో లైటింగ్ సరిపోలేదనే ప్రశ్నకు లైటింగ్‌ను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామని వివరించారు. మరుగుదొడ్లు, స్నానాలకు దిగే ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులను సిద్ధం చేసినట్లు తెలిపారు. 40 పడవలను దానిపై గజ ఈతగాళ్లను ఉంచనున్నట్లు చెప్పారు. ఈ ఏడాది ఎస్‌డిఆర్‌ఎఫ్ 70 మంది బృందాలు అదనంగా వస్తున్నట్లు తెలిపారు. డిఎస్‌పి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 500 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ఏడాది 25 డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తున్నామని తెలిపారు.

యాత్రికులకు ఇబ్బందుల్లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

టి.నరసాపురం :మహా శివరాత్రి ఉత్సవాలకు వచ్చే సందర్శకులకు అసౌకర్యం కలుగకుండా జాగ్రత్త వహించాలని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులకు ఎస్ఐ ఎం.జయబాబు సూచించారు. స్థానిక శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి కాశీ విశ్వేశ్వరస్వామి దివ్య క్షేత్ర ప్రాంగణంలోని అన్నదాన భవనంలో ఆలయ ఉత్సవ కమిటీ ఛైర్మన్ కమ్మెల రమేష్ రాజు అధ్యక్షతన కమిటీ సభ్యులకు సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్ఐ జయబాబు మాట్లాడుతూ మహా శివరాత్రికి వచ్చిన వారికి ఎటువంటి అసౌకర్యాలు ఏర్పడకుండా కమిటీ వారు బాధ్యతలు తీసుకోవాలని ఆయన తెలిపారు. పార్కింగ్ పరిసరాల్లో సీసీ కెమెరాను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. సందర్శకులు ఏ విధమైన ఇబ్బందులు ఉన్నా తమకు వెంటనే తెలియపరచాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ జయకుమార్, పసుమర్తి రాము, పర్వతనేని మురళీ, లింగారెడ్డి రెడ్డి శ్రీనివాస్, మణికంఠ, వెజ్జురాజు, కొప్పాల బద్రి, చేబోలు తాతారావు, పర్వతనేని ప్రశాంత్, రవి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

కలిదిండి :శివరాత్రి పండుగ నేపథ్యంలో స్థానిక శ్రీ పార్వతీ సమేత శ్రీ పాతాళ బోగేశ్వర స్వామి ఆలయం వద్ద యాత్రికులు సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్యనిర్వణాధికారి వివిఎన్‌కె.శేఖర్ అన్నారు. కలిదిండి ఎస్ఐ వి.వెంకటేశ్వరరావుతో కలిసి ఏలూరు డిఎస్‌పి డి.శ్రావణ్‌కుమార్, కైకలూరు రూరల్ సిఐ వి.రవికుమార్ ఉత్సవ ఏర్పాట్లు పరిశీలించారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తడినాడ బాబు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

శివరాత్రి సందర్భంగా ప్రత్యేక బస్సులు

నూజివీడు టౌన్ :నూజివీడు డిపో నుంచి బలివే క్షేత్రానికి ఈ నెల 25వ తేదీ మధ్యాహ్నం నుంచి 27వ తేదీ ఉదయం 15 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ పవన్ కుమార్ తెలిపారు. ప్రయాణికుల సంఖ్యను బట్టి ఇంకా బస్సులు పెంచుతామని తెలిపారు. అలాగే శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ఐదు ప్రత్యేక బస్సులు సిద్ధం చేశారని తెలిపారు.

ప్రిన్సిపల్ జాస్మిన్ సస్పెన్షన్

ప్రజాశక్తి - ముదినేపల్లి

స్థానిక ఎస్‌జివి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మొండితోక జాస్మిన్ సస్పెండ్ అయ్యారు. ఈ మేరకు ఇంటర్మీడియట్ బోర్డు రీజనల్ జాయింట్ డైరెక్టర్ శారద ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 4న కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమానికి జాస్మిన్ ఆలస్యంగా రావడం, నిర్వహణను పట్టించుకోకపోవడం, కూటమి నాయకుల పట్ల ఆమె ప్రవర్తించిన తీరుపై ఆర్‌జెడికి సమాచారం పంపడంతో ఆమె ఇటీవల కృష్ణా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సాల్మన్‌రాజుతోపై అంశాలపై విచారణ జరిపించారు. విచారణ అధికారి అందించిన నివేదికను పరిశీలించిన అనంతరం ఆర్‌జెడి శారద ఆమెను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా సత్యనారాయణ మూర్తి కొనసాగుతున్నారు.

190 పొగాకు బ్యారన్‌లపై చర్యలకు సిఫార్సు

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

పశ్చిమ ఏజెన్సీలో వర్జీనియా పొగాకు క్యూరింగ్ కోసం అనుమతి లేకుండా నిర్మించిన సుమారు 190 బ్యారన్‌లపై చర్యలకు సిఫారసు చేసినట్లు జంగారెడ్డిగూడెం పొగాకు వేలం కేంద్రం యాక్షన్ సూపరింటెండెంట్ బి.శ్రీహరి తెలిపారు. బుట్టాయగూడెంలో వివిధ పొగాకు బ్యారన్‌ల వద్ద జరుగుతున్న వర్జీనియా పొగాకు క్యూరింగ్‌ను ఎసిఒ సుధీర్‌తో కలిసి పరిశీలించారు. పొగాకు గ్రేడింగ్‌లో బోర్డు అధికారుల సూచనలను పాటించాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - ఏలూరు

ఆర్‌ఆర్ పేట, ఏలూరు సెక్షన్ పరిధిలోని 33/11 కెవి సంతోష్‌నగర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న 11 కెవి సంతోష్‌నగర్ ఫీడర్‌కు చెట్ల కొమ్మలు తొలగించడం, లైన్లకు మరమ్మతు పనులు చేయనున్న నేపథ్యంలో ఈ నెల 25వ తేదీ మంగళవారం ఉదయం 8.30 గంటల నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆపరేషన్ ఏలూరు కెఎం.అంబేద్కర్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆ సమయంలో సంతోష్‌నగర్ స్టేషన్ పరిధిలోని సంతోష్ నగర్, సర్వాణి స్కూల్ ఏరియా, 12 పంపుల సెంటర్, అలేక్యమ్మ గుడి ఏరియా, పెద్దింటి వారి వీధి, నూకాలమ్మ గుడి ఏరియా, తంగెళ్లముడి బ్రిడ్జి ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

మూడు రోజులు మద్యం దుకాణాలు బంద్

ప్రజాశక్తి - పోలవరం

మండలంలో పట్టిసీమలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజాశాంతి పరిరక్షణలో భాగంగా పోలవరం, గూటాల, పట్టిసీమ గ్రామాల పరిధిలో ఉన్న మద్యం దుకాణాలను ఈ నెల 25వ తేదీ సాయంత్రం నాలుగు గంటల నుంచి 27వ తేదీ రాత్రి పది గంటల వరకు మూసి ఉంచాలని తహశీల్దార్ సాయిరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాజశేఖరాన్ని గెలిపించాలని ప్రచారం

దెందులూరు :కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరానికి తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ కూటమి దెందులూరు నియోజకవర్గ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఏలూరు రూరల్ మండలంలోని శ్రీపర్రు, మాదేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు సహా పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో విస్తృతస్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

పేరుమార్పు / సవరణ

నా కుమార్తె షేక్ పాప, (పాత పేరు) D/o షేక్ వలి నివాసం : డోర్ నెం. 5-56, కాలనీ, లింగపాలెం మండలం, కొత్తపల్లి, పశ్చిమ గోదావరి జిల్లా. నా యొక్క కుమార్తె పూర్వపు పేరు **షేక్ పాప** అని ఆధార్‌లో తప్పుగా నమోదు కాబడినది. ఇప్పుడు కొత్తగా పేరు మార్పు / సవరణ చేయగా షేక్ షమ్రిన్ D/o షేక్ వలి, మస్తాన్‌బీ గా మార్పు చేయడం జరిగినది. నేటి నుండి నా కుమార్తె పేరు **షేక్ షమ్రిన్ D/o షేక్ వలి మస్తాన్‌బీ** (SHAIK SHAMRIN D/O SHAIK VALI) పదవ తరగతి మార్కులు మరియు పుట్టినతేది సర్టిఫికెట్ ఆధారంగా మార్పు చేయడం జరిగినది.

CHANGE OF NAME

I, **BANDI VENKATA RAMANI** W/o. Bandi Ganapathi, D.No. 2-81-1, Peda Mamidipalli, Palakol Mandal,W.G.Dt, A.P. I have changed my name from **JAKKAMSETTI VENKATA RAMANA** (Old name) to **BANDI VENKATA RAMANI** (New name) hence forth I am being called **BANDI VENKATA RAMANI** W/o.Bandi Ganapathi for all purposes.

గ్రామపంచాయతీ కార్యాలయము, గొల్లగూడెం

టెండరు ప్రకటన

తేది.27-02-2025

ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, గొల్లగూడెం గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ క్రింది పనులు నిర్వహించుటకు ది. 01-04-2025వ తేదీ నుండి ది. 31-03-2026 వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు ది. 05-03-2025వ తేదీ ఉదయం 11.00లకు పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిచే గానీ లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం 2.00 లకు హాజరైన టెండర్లదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరవబడును. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరముల కొరకు కార్యాలయం పనిచేయు వేళలయందు పంచాయితీ కార్యదర్శిని అడిగి తెలుసుకొనగలరు.

వ.నెం.	పని పేరు	సంఖ్య	కాలపరిమితి	ధరావత్తు
1	పారిశుద్ధ్య సిబ్బంది	03	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
2	ఎలక్ట్రీషియన్	01	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
3	పంపు ఆపరేటర్	01	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-

నోట్: 1) గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) పంచాయితీ నిధులు, నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. 3) ఎలక్ట్రీషియన్ పని కొరకు దరఖాస్తు చేసుకొన్న వారు సంబంధిత ప్రావీణ్యతా ధ్రువీకరణ పత్రంను సమర్పించవలెను. 4) టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.

సం/- సునంద కొలకలూరి
పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయతి, నెక్కలం గొల్లగూడెం